బౌద్ధ గురువు ఆనంద్ కౌసల్యాయన్ మహాథేరో జీవితం ఆదర్శప్రాయం

నివాళులర్పిస్తున్న బౌద్ధాచార్యులు

భైంసా, జూన్ 22 : గొప్ప సామాజిక సంఘ సంస్కర్త డాక్టర్ భదంత్ ఆనంద్ కౌసల్యాయన్ మహాథేరో జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బౌద్ధాచార్యులు హేమ్లే ప్రసంజిత్ అన్నారు. భైంసాలో శనివారం ఆనంద్ కౌసల్యాయన్ మహాథేరో 36వ వర్ధంతి నిర్వహించారు. హిందీ సాహిత్య సమ్మేళనం, ప్రయాగ, రాష్ట్రభాషా ప్రచార సమితి వర్ధ మొదలైన వాటికి పని చేశాడని తన పుస్తకాల్లో అందరికీ సులభంగా అర్థమయ్యేలా భాషను ఉపయోగించాడని కొనియాడారు.

ఏకకాలంలో రైతు రుణమాఫీ

ఎదులాపురం, జూన్ 22 : ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకున్న రూ.2లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. ఏకకాలంలో రూ.31వేల కోట్లతో రుణమాఫీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం ద్వారా దాదాపు 47లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల మల్లేశ్, ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మావల మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, యువజన జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, రాజేశ్వర్ యాదవ్ పాల్గొన్నారు.

జడ్పీ నిధులు మంజూరు

కుంటాల, జూన్ 22 : కుంటాల మండలం విట్టాపూర్ గ్రామంలోని ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి నిధుల మంజూరు ఉత్తర్వుల కాపీని శనివారం కులస్తులకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ కొత్తపల్లి బుచ్చన్న అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్‌పర్సన్ విజయలక్ష్మీరామ్‌కిషన్ రెడ్డి, జడ్పీటీసీ గంగామణిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దాసరి మధు, మాజీ సర్పంచ్ లక్ష్మీరమేశ్, మాజీ ఎంపీటీసీ చంద్రకాంత్, నాయకులు విఠల్ రావు పటేల్, లింగారం పటేల్, ఆలూరు లింగారెడ్డి, సాయన్న, వీడీసీ అధ్యక్షుడు సీహెచ్ అశోక్, గ్రామస్తులు పిట్ల రాజన్న, సీహెచ్ రవి, రాములు, పిట్ల భోజన్న, భూషణ్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి మండల స్థాయి పోటీలు

జైనథ్, జూన్ 22 : మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం మండల స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ అల్లూరి దయానంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు మండల స్థాయి ఎంపిక పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పోటీలకు వచ్చే విద్యార్థులు ఆధార్ కార్డు, బోనఫైడ్ జిరాక్స్, పాస్ ఫొటో సైజ్ ఫొటోలతో హాజరుకావాలన్నారు. ఆరు పరీక్షల్లో నెగ్గిన విద్యార్థులకు అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

- జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్
- నార్నూర్‌లో మండల సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్, జూన్ 22 : మండల శాఖ అధికారులు సమయ పాలన పాటిస్తూ, అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి కృషి చేయాలని జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కనక మోతుబాయి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు మండల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పోడు భూములు సాగు చేస్తున్న రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మైనర్ మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. వానకాలం సీజన్ కావడంతో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్ల పనులు త్వరగా ప్రారంభించేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో జవహర్, తహసీల్దార్ జాడి రాజలింగం, వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, సహకార సంఘం చైర్మన్ సురేశ్, ఐటీడీఏ డీఈ శివప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఏఈఈలు జాడి లింగన్న, రాథోడ్ సునీల్, శ్రీనివాస్, వైద్యాధికారి రాంబాబు, ఎంఈవో ఆశన్న, సీడీపీవో శారద, వ్యవసాయ అధికారి రమేశ్, ఏపీఎం మైస రమేశ్, ఏపీవో జాదవ్ సురేశ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా జడ్పీచైర్మన్ జన్మదిన వేడుకలు

ఉట్నూర్ : రాథోడ్ జనార్దన్‌కు కేక్ తినిపిస్తున్న రవి, నాయకులు

ఉట్నూర్, జూన్ 22 : మండల కేంద్రంలోని జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్ధన్ నివాసంలో ఆయన జన్మదిన వేడుకలు కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జాదవ్ రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బాలాజీ, నాయకులు అరికెల్ల అశోక్, దావుల రమేశ్, రాంప్రసాద్, మడావి రాములు పాల్గొన్నారు.

నార్నూర్, జూన్ 22 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీచైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అందించి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి,ఎంపీడీవో జవహర్,తహసీల్దార్ జాడి రాజలింగం,వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్,సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్,ఐటీడీఏ డీఈ శివప్రసాద్,ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ ఏఈఈలు జాడి లింగన్న,రాథోడ్ సునీల్,శ్రీనివాస్,వైద్యాధికారి రాంబాబు,ఎంఈవో రాపెల్లి ఆశన్న,సీడీపీవో శారద,వ్యవసాయ అధికారి గిత్తే రమేశ్,ఏపీఎం మైస రమేశ్,ఏపీవో జాదవ్ సురేశ్,ఎంపీటీసీలు పరమేశ్వర్,రేణుకబాయి,ఏత్మాబాయి,కళావతి,అబేతాఖానామ్,మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్,రాథోడ్ విష్ణు,ఉర్వేత రూప్‌దేవ్,మడావి రూప్‌దేవ్,నాయకులు కనక ప్రభాకర్,రాథోడ్ ప్రభాకర్,ఉత్తమ్,సయ్యద్‌ఖాశీం,రెడ్డినాయక్ పాల్గొన్నారు.

వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి

నార్నూర్, జూన్ 22 : పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జీన్‌గూడలో పిల్లలు, గర్భిణులకు వ్యాక్సినేషన్ వేశారు. అలాగే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది సత్తవ్వ, సుశీల, హిమబిందు, ప్రియాంక, శీల, జంగుబాయి, అంగన్‌వాడీ టీచర్ పంచశీల, ఆశకార్యకర్త దుర్గం సుగుణ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత

ఎదులాపురం, జూన్ 22 : మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదిలాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 100 డేస్ స్పెషల్ అవగాహన క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత హాజరై మాట్లాడుతూ మిషన్ శక్తి పథకం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. 100, 181 టోల్ ఫ్రీ నంబర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని అంగన్‌వాడీలను కోరారు. సంకల్ప్ వంద రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీడీపీవో నర్సమ్మ, సూపర్‌వైజర్ , జిల్లా మహిళా సాధికారత సిబ్బంది కృష్ణవేణి, కోటేశ్వర్, నిఖిలేశ్వర్, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి

మాట్లాడుతున్న నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి

సోన్, జూన్ 22 : ప్రస్తుత కాలంలో భూగర్భజలాలు ఇంకిపోతున్న దృష్ట్యా రానున్న తరాలకు నీటి పెంపుదలకు పాంఫండ్(చిన్నచిన్న) కుంటలు నిర్మించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. శనివారం సోన్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 3వ విడుత ప్రజావేదిక కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. భూగర్భజలాలు పడిపోతున్నాయని, ఇష్టానుసారంగా బోర్లు వేసుకోవడం ద్వారా నీరు ఇంకిపోతుందన్నారు. చిన్న, సన్నకారు రైతులకు గ్రామాల్లోని ఎంపీడీవోలు, ఏపీవోలు, కార్యదర్శులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు అవగాహన కల్పించి ఉన్న భూమిలో చిన్న కుంటలాగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా జలాలు పెరుగుతాయన్నారు. అదే విధంగా పని ప్రదేశాల్లో మాస్టర్‌లో కొన్నింటిలో సంతకాలు చేయలేదని, కేవలం నిర్లక్ష్యంతో తప్పులు జరుగుతున్నాయని ఇవి కాకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బర్ల మానస, హెచ్ఆర్ సుధాకర్, అంబుర్స్‌మెంట్ నవీన్, ఏపీవో మంజుల, ఏపీఎం గంగామణి, ఎంపీవో కలీం, డీఆర్పీ, వీఏస్ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తైబజార్, స్లాటర్ హౌజ్ వేలం పాట

ఎదులాపురం, జూన్ 22 : ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం 2024-25 సంవత్సరానికి పట్టణంలోని తైబజార్, స్లాటర్ హౌజ్ కోసవ వేలం పాటను మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ నిర్వహించారు. తైబజార్ వేలంలో బిడ్డర్లు పోటీ పడ్డారు. చివరికి 9 నెలలకు గాను మీర్జా అమీనా బేగ్ రూ.20లక్ష ల69వేలకు తైబజార్ వేలం దక్కించుకున్నారు. అలాగే స్లాటర్ హౌజ్ 9 నెలలకు గాను ఇఫ్తేకార్ అహ్మద్ రూ.1,16,000లకు దక్కించుకున్నారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. తొమ్మిది నెలల పాటు వీరికి టెండర్ ఇస్తు వాటికి సంబంధించిన పత్రాలు అందించడం జరిగిందన్నారు. వచ్చిన నిధులతో మున్సిపల్ అభివృద్ధికి కేటాయిస్తామని పేర్కొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

కుంటాల, జూన్ 22 : మండలంలోని వివిధ విద్యాసంస్థలలో 1 నుంచి 19 ఏళ్ల నిండిన విద్యార్థులకు నులి పురుగు నివారణ మందులను ఇటీవల పంపిణీ చేపట్టారు. శనివారం మండల కేంద్రంలోని సృజన విద్యా నిలయంలో విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొత్తకాపు గంగన్న, ఏఎన్ఎం సక్కు, ఆశ కార్యకర్తలు విజయలక్ష్మి, మమత, దేవకి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీవోఎస్ ద్వారానే మందులు విక్రయించాలి

సోన్, జూన్ 22 : రైతులకు మందులను పీవోఎస్ ద్వారానే అందించాలని ఇన్‌చార్జి సోన్ మండల వ్యవసాయశాఖ అధికారి వసంత్‌రావు అన్నారు. శనివారం సోన్‌లోని రైతు వేదికలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ డీలర్లు తప్పకుండా రైతులకు పీవోఎస్ ద్వారానే విక్రయించాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ క్లస్టర్ల ఏఈవోలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ది ఫ్లో ఆఫ్ హెల్పింగ్ హ్యాండ్

బాసర, జూన్ 22 : బిద్రెల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ది ఫ్లో ఆఫ్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ అండగా నిలిచారు. మృతుడి కూతురు చదువుకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. శనివారం పాప ఫీజు చెల్లించి, యూనిఫాం అందజేశారు.

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌కు సన్మానం

బోథ్, జూన్ 22 : రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆయన ఛాంబర్‌లో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. సిరిసిల్ల రాజయ్యకి జిల్లాతో ఉన్న అనుబంధాన్ని, గత స్మృతులను, గోర్ల రాజు యాదవ్ సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఇక్కడ చేసిన అభివృద్ధి పనులను గుర్తుకు తెచ్చుకున్నారు. బోథ్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు మంజూరు అయ్యే విధంగా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుమ్రం కోటేశ్వర్, పీఏసీఎస్ డైరెక్టర్ రాజు యాదవ్ పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బోథ్, జూన్ 22 : హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఆదిలాబాద్ జిల్లాలో మందుల కొరత తీర్చాలని, వైద్య ఆరోగ్య శాఖలో పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్‌ల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు.

న్యాయ సహాయం అందిస్తాం

ఎదులాపురం, జూన్ 22 : ఆదిలాబాద్ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్న, రిమాండ్ లో ఉన్న మహిళా ఖైదీలకు న్యాయ సహాయం అందిస్తామని న్యాయ సహాయ మండలి న్యాయవాదులు గంగారం, ఏ అశోక్ అన్నారు. శనివారం జిల్లా జైలులో మహిళా ఖైదీలకు ఈ విషయంపై అవగాహన కల్పించారు. ముందుగా జైలులో ఉన్న వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి ఎలాంటి న్యాయ సహాయం అందిస్తామని వివరించారు.

జడ్జిని కలిసిన కలెక్టర్

నిర్మల్ జిలా జడ్జికి పూల మొక్క అందజేస్తున్న కలెక్టర్

నిర్మల్ అర్బన్, జూన్ 22 : నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు కార్యాలయంలో జిల్లా జడ్జి కర్ణ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పూలమొక్కను అందజేశారు.

మొక్కలు సిద్ధంగా ఉంచాలి

మొక్కలు పరిశీలిస్తున్న ఎంపీడీవో శేఖర్

తలమడుగు, జూన్ 22 : వర్షాకాలం నేపథ్యంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఎంపీడీవో ఎస్ శేఖర్ అన్నారు. శనివారం చర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీను సందర్శించారు. నర్సరీ నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో వినోద్ కుమార్, ఏపీవో మేఘమాల ఉన్నారు.

పంట క్షేత్రాల సందర్శన

కుంటాల, జూన్ 22 : కుంటాల మండలం విట్టాపూర్ గ్రామంలో రైతులు సాయరెడ్డి, భూమన్నకు చెందిన పత్తి పంట క్షేత్రాలను శనివారం ఏఈవో గణేశ్ సందర్శించారు. ఎరువుల వాడకం, పత్తిని ఆశించే పురుగులు వాటి యొక్క నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించామని ఏఈవో తెలిపారు.

టీ-షాట్లో ఎన్ఎంఎంసీపై అవగాహన

దస్తురాబాద్, జూన్ 22 : మున్యాల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు శనివారం టీ-షాట్‌లో ప్రచురితమైన ఎన్ఎంఎంసీపై(నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులు శ్రద్ధగా విన్నారు. ఈ సంవత్సరం పాఠశాల నుంచి ఖచ్చితంగా స్కాలర్‌షిప్‌లు సాధిస్తామని 8వ తరగతి విద్యార్థులు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వామన్ రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వినతి

నిర్మల్ అర్బన్, జూన్ 22: నర్సాపూర్(జీ) మండలం బామ్ని మీదుగా కుంటాలకు బస్ సౌకర్యం కల్పించాలని శనివారం నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డికి పలువురు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారంగాపూర్ మండలం బీరవెల్లి, తాండ్ర, దోనిగాం తిమ్మాపూర్ మీదుగా అదనంగా గొల్లమాడకు వరకు మరో బస్సు నడపాలని విన్నవించారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

వెంకట్రావును సన్మానిస్తున్న టీడీఏ అసోసియేషన్ నాయకులు, సభ్యులు

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 22 : ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని విద్యదాత అవార్డు గ్రహీత తన్నీరి వెంకట్రావు అన్నారు. నిర్మల్‌లో విజయ పాథలోజికల్ ల్యాబ్‌లో తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వికాసం ద్వారా శాస్త్రీయత, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరెళ్ల హనుమంతు మాట్లాడుతూ గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి మీలో ఎవరు లక్షాధికారి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. వందే మాతరం ఫౌండేషన్ గుర్తించి వెంకట్రావుకు విద్యాదాత అవార్డు ప్రదానం చేశారన్నారు. కార్యక్రమంలో టీడీఏ జిల్లా అధ్యక్షుడు సంతోష్‌కుమార్, నిర్మల్ పట్టణ అధ్యక్షుడు ప్రకాశ్, రాజులదేవి శ్రీనివాస్, సుధాకర్, గంగాధర్, నరేశ్, సంపత్, ఆంజనేయులు, మేఘనాథ్, సురేశ్, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

బాసర ఆలయ అభివృద్ధికి సహకరించండి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జూన్ 22 : బాసర ఆలయ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ శనివారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 50 కోట్ల నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెనక్కి తీసుకోవడం జరిగిందని, మళ్లీ యథావిధిగా బాసర ఆలయ అభివృద్ధికి మంజూరు చేసి పనులను ప్రారంభించాలన్నారు. ఆయన వెంట నాయకులు సాంపల్లి రమేశ్, పండిత్ రావు, వెంకట్ రావు పటేల్ ఉన్నారు.

పంచాయతీరాజ్ ఇంజినీర్‌ను కలిసిన ఎమ్మెల్యే

భైంసా, జూన్ 22 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ ఇంజినీర్‌ను శనివారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. మార్చి నెలలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసి ఎన్‌బీ రికార్డు అయినా కూడా ఆన్‌లైన్ కాకపోవడంతో ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే సర్క్యులేషన్ కాపీని జారీ చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు సాంపల్లి రమేశ్ ఉన్నారు.

సామాజిక కార్యకర్తకు సన్మానం

పండరిని సన్మానిస్తున్న నాయకులు, వర్తకులు

కుభీర్, జూన్ 22: మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త సాప పండరికి తమిళనాడులోని ఓ యూనివర్సిటీ సామాజిక సేవా కార్యక్రమాలకు గాను డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. దీంతో కుభీరుకు చెందిన పలువురు వర్తక, వ్యాపారులు, నాయకులు ఆయనను శాలువాలతో సన్మానించారు. మాజీ ఎంపీపీ బోయిడి విఠల్, దత్తుసింగ్, శంకర్ సింగ్, రావుల శ్యామన్న, ప్రదీప్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

బాసర, జూన్ 23: మండలంలోని కిర్గు(కే) గ్రామానికి చెందిన కదం గంగాధర్(45) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం... గంగాధర్ మద్యానికి బానిసై రోజు మద్యం తాగేవాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది శనివారం గ్రామంలోని రోడ్డ మోడ్ గుట్ట వద్ద గల చెట్టుకు ఉరివేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నిర్మల్ అర్బన్, జూన్ 22: నిర్మల్‌లోని ఇందిరమ్మ కాంప్లెక్ వెనుకాల గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతుని వయస్సు 40-50 సంవత్సరాలు ఉం టుందని ప్యాంటు, చొక్కా ధరించాడని మృతదేహాన్ని మార్చరికి తరలించడం జరిగిందని, ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీసులను సంప్రదించాలన్నారు.

వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదు

ఖానాపూర్, జూన్ 22: పట్టణ శివారులోని డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉంటున్న వారు తమ వ్యక్తిగత వివరాలను ప్రైవేట్ వ్యక్తులకు తెలియజేయరాదని మున్సిపల్ కమిషనర్ మనోహర్ సూచించారు. ఇండ్ల వద్ద ప్రభుత్వ అధికారులు సర్వే చేయడం లేదని మోసపూరిత మాటలతో ఎవరైన సర్వే చేపట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని, తమ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాత, రేషన్‌కార్డులాంటి వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు.

పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 22: నిబంధనలకు విరుద్దంగా పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశి అన్నారు. నిర్మల్‌లోని ప్రిన్స్ హై స్కూల్‌లో నిబంధనలకు విరుద్దంగా పుస్తకాలు అమ్ముతుండగా ఎంఈవో శంకర్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లాలో విచ్చలవిడిగా పుస్తకాలను అమ్ముతున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇందూరు విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ చంద్రగిరి శివకుమార్, దినేశ్, సన్ని, లక్కీ, గణేశ్, రామకృష్ణ, రాజేందర్, సన్ని పాల్గొన్నారు.

పోల్ క్లైంబింగ్ పరీక్షలు

పోల్‌క్లైమింగ్ చేస్తున్న అభ్యర్థి

ఎదులాపురం,జూన్ 22 : జూనియర్ లైన్‌మెన్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆదిలాబాద్‌లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ జేఆర్ చౌహాన్ ఆధ్వర్యంలో శనివారం పోల్ క్లైంబింగ్ పరీక్షలు నిర్వహించారు. పది మంది అభ్యర్థుల్లో ఒకరు చనిపోగా తొమ్మిది హాజరయ్యారు. వీరికి విద్యుత్ స్తంభంపై ఎక్కడం, దిగడం వంటి వారి ప్రతిభను పరిశీలించారు. వీడియో గ్రాఫి పర్యవేక్షణలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించామని ఎస్ఈ తెలిపారు. పోల్ క్లైంబింగ్ పరీక్షలో తొమ్మిది మంది హాజరుకాగా ఐదుగురు ఎంపికైనట్లు ఎస్ఈ చౌహాన్ తెలిపారు. ఇక్కడ